
# సారా తరంగం

ఎం.కె. దేవకి



మా ఊరికి ఒక చివర మా ఇల్లుంటే ఇంకో చివర మా ఇస్కూలుండేది.

మా ఇంటి సుట్టుపక్కలున్న ఇండ్ల గురించి, మనసుల గురించీ నాకంతగా తెల్దుగానీ, మా ఇస్కులు సుట్టుపక్కలున్న ఇండ్ల గురించి, మనసుల గురించీ మాత్రం బాగా తెల్సు. ఎవురు దుర్మార్గులో, ఎవురు దొంగలో, ఎవురెవురికి తెలివితక్కువో, ఎవురికి నక్కజిత్తులుండాయో, ఎవురు గయ్యాలో, ఎవురికి నోట్లో 'ఏలుబెట్టినా కొరకను తెలీదో అరటిపండొలిసినట్లు సెప్పగలన్నేను.

మా ఇస్కూలు సుట్టూ ఉండేవాళ్లలో శానా మంది ఒడ్డోళ్లు. కొంతమంది పల్లోళ్లు. గాండ్లో లిండ్లొక రొండుండాయి. ఆ ఇండ్లలో ఉండే మొగో ళ్లందరూ తాగుబోతులే. అందుకే దినానికొక తిర ణాల మాకు.

ఎప్పుడూ ఏదో ఒక ఇంటి నుంచి గలాంబులాం అని కొట్లాట సెవుల్లో గింగురుమంటా ఉంటాది.

అరుపులు సెవుల్లో బడిందంటే మాకు కాదు, మా అయివోర్లక్కూడా పాటం మింద మన సుండదు.

మా ఇస్కూల్లో ఒగట్నుంచి మూడో తరగతొ రకు కలాసులు సెట్టుకిందే. ఆగ్నేయం మూలలో యాపసెట్టు, రాగి సెట్టున్న రచ్చబండమింద ఒగటి నుండి మూడో తరగతొరకు సదివే పిలకాయిలు కొంచెం ఎడంఎడంగా కూసొనే వాళ్లు. అక్కడే మా సిన్నయి వోరు కుర్సీలో కూసోని, బెత్తం సేతిలో బట్టుకోని పాటాలు సెప్పేవోడు. అరుపులినిపిస్తే సాలు మనసు పాటం మింది నుంచి ఎప్పుడో గుడిసెల్లోని కొట్లాటలోకి జారుకొనేది.

నాల్గు, అయిదు తరగతోల్లు పూరింటి లోపల కూసొనేవోళ్లు. వాళ్లకు పెద్దయివోరు పాటాలు జెప్పేవోడు. ఆ అయివోరంటే మా ఇస్కూల్లో అందరికీ అడలు.

పెద్దయివోరు డిక్టేసను సెప్పేటప్పుడూ అందురూ వర్సగా ఎండలో నిలబడి పల కమింద రాయల్ల. అందుకని గలాట మొదలుకాంగానే పెద్ద యివోరు ఎప్పుడెప్పుడు డిక్టే సన్ సెప్తాడా అని లోపలుండే పిలకాయిలు ఎదురుసూసే వోళ్లు.

పెద్దయవోరు డిక్టేసనంటే సాలు మేమంతా బిలబిలా బయటికొచ్చేవోళ్లం. ఎవురె వురు కొట్లాడుకుంటా వుండా రో గొంతుల్ని బట్టే మాకు తెలి సిపోయేది. అయివోరు సెప్పే డిక్టేసనుకొక సెవ్వు, గలాటా కొక సువ్వు పారేసేవోళ్లం.

ఆరోజు బయటికి రాంగానే కొట్లాట పిల్లోనింట్లోదని అర్త మైపోయింది. అరుపులు జాస్తి కావడంతో అయివోరు డిక్టేసను సెప్పడం నిలిపేసి ఇస్కూలు సుట్టూ ఉన్న మొండిగోడ దెగ్గిర తొంగి తొంగి సూడ్డం మొదలు బెట్నాడు. అంతవ రకు పిల

కాయల్ని అదిలిస్తా కర్ర బెత్తంతో పిలకాయిల ఈపుల మింద ఇమానం మోత మోయిస్తుండిన సిన్నయివోరు కూడా పెద్ద యివోరు పక్కన జేరినాడు.

అదే సందని మా పిలకాయిలంతా బయటి కొచ్చి కొట్లాట దెగ్గిర సేరినాము. అక్కడ జరిగే సిత్రాన్ని కండ్లారా జూసి అయివోర్లకు సెప్పాలనే ఆత్రం మాది.

మే బొయ్యేటప్పటికి 'ఓయబ్బె, ఓర్నాయినో' అని పిల్లోని పెండ్లాం అరస్తా ఉంటే "ఎదురు మాట్లాడ్తావా- ఎదురు, నీయమ్మా..." అని బూతులు తిడ్తా రోకలి బండతో తగిలేది తప్పేది తెలీకుండా తిప్పించి మల్లంచి కొడ్తా ఉండాడు పిల్లోడు. పిల్లికండ్లుండడం వల్లేమో అందరూ పిల్లో డనే పిలిచేవాళ్లు.


అప్పటికే సుట్టూ శానామంది జనం చేరినారు. అరుపులిని వాళ్లింటికాణ్నుంచి పరిగెత్తుకోనొచ్చిన సమేగాని పెండ్లాం "ఓరే పాపిష్టోడా! అది సచ్చిపో తుందిరా" అని పిల్లోని సేతిలోని రోకలి బండను గుంజుకోడానికి తంటాలు పడి వాడొక నెట్టు నెట్ట డంతో ఇవతలికొచ్చిపడింది.

పెండ్లాం కిందపడగానే సమేగానికి ఎక్కడలేని రోసం పొడుసుకోనొచ్చింది. ఎంటనే పిల్లోని మిందికి ఎగబాకినాడు. వాళ్లిద్దరూ కొట్టుకుంటా ఉంటే పిల్లోని పెండ్లాం ఊడిపోయిన జుట్టుముడే సుకుంటా గుడ్లప్పగించి సూస్తు ఉంది.

"నీయబ్బడాలా. పోయే. పొయ్యి ఆడేడన్నా వాటికంటిక్కనిపించకుండా మొరుగ్గా సావు. లేక పోతే వాడి సేతిలో సచ్చిపోతావ్" అని వాళ్ల

## ఆంత్రా బాధ

బాలీవుడ్‌లో కూడా ముగ్గురున్న చోట నాలుగు గ్రూపులు నడుస్తుంటాయి. లోలోపల ఒకరంటే ఒకరికి పడదు. పాపం ఈ రాజకీయాలతో ఆంత్రా బాగా ఇబ్బంది పడుతోంది. రామ్ గోపాల్ వర్మ కంపెనీలో చేరానని తొంభై తొమ్మిది శాతం నాతో పనిచేసేందుకు ఒప్పుకోవడం లేదు. ఇప్పుడు రామును వదిలేస్తే గానీ బయట అవకాశాలు రావు. అలాగని రాము వద్దే వుంటే ప్రతి సినిమాలోనూ నాకే ఛాన్సివ్వడు అంటూ చెబుతోంది. గతంలో ఊర్మిళ పరిస్థితి కూడా ఇంతే. ఏదైతే నేం త్వరలో ఏదో ఒక నిర్ణయం తీసుకుంటానని ఆంత్రామాలి తమ మనసులోని బాధను బయటకు చెప్పుకుంటోంది.



సిన్నత్త పాపక్క పిల్లోని పెండ్లాన్ని రెక్కబట్టి గుంజింది. అన్నింటికీ తెగించిన దాన్లా ఆయమ్మ మొండికేసుకోని రానని మొరాయించింది. ''యాడన్నాసావు'' అని పాపక్క పక్కకొచ్చేసింది.

ఇంతలో ఎక్కణ్ణుంచో సమేగాని పెద్దకొడుకు ఊడిపడినాడు.

''ఏంరా! మాదర్సేద్ నా కొడకా. ఒళ్లు తిమ్మిరెక్కిందా? తెల్లారేసరికి ఉచ్చులు దొరికిందని పికల్దాగా తాగి ఈ రంగం సేత్తన్నావా? ఆడోళ్ల దెగ్గర కాదురా నీ పెతాపం . నా దెగ్గిర సూపెడ్దువు రారా. మాయమ్మనే కొడ్తావురా లమ్డీకొడకా'' అని అరస్తా లుంగీ ఎగగట్టి పిల్లోని మిందికి బోయినాడు. కొడుక్కి సందిచ్చి సమేగాడు పక్కకు తప్పుకొని నిలబడ్డాడు.

ఎక్కడో ఉండినసమేగాని కూతురికి కూడా ఇసయం తెల్సినట్టుంది. ఊడిపోయిన జుట్టును ముడేసుకుంటా ఒగుర్సుకుంటా పరిగెత్తుకోనొచ్చింది. ఆయమ్మకు జరిగిందంతా ఇవరంగా తెలిసినట్టు లేదు. అయినా తమ్మునితో కలబడుతున్న పిల్లోన్ని జూడగానే బూతులు దిట్టడం మొదలు పెట్టింది. ''పొరక దిరగేసి కొడ్తా, నాయాలా! ఏమనుకొంటివో'' అని ఎచ్చరించింది.

సమేగాని కూతురు నోరిప్పిండంటే అడ్డూ ఆపూ ఉండదు. అంత గెయ్యాల్ది.

సమేగాని దండుమింది కొచ్చేటప్పిటికి పిల్లోనికి దిక్కుతెల్లేదు. వాళ్ల మాటలకు రోసం ముంచుకొచ్చింది. మొగుడితో సావు దెబ్బల్దిన్నా వాళ్లు నలుగురూ మొగున్ని సాపిస్తా ఉంటే పిల్లోని పెండ్లానికి మొగుని మింద జాలి పుట్టుకొచ్చింది. అయినా ఏమీ అన్లేక పుల్కుపుల్కుమని సూస్తుకూసోనుంది.

ఇంతలో పిల్లోడు ఆడలేనమ్మ మద్దెం ఓడన్నట్లు 'నీవల్నే కదే లంజా!'' అంటా పెండ్లాం నెత్తిమింద రోకలి బండతో ఒక్క ఏటేసినాడు. అంతే రెండు చేతుల్తో తలను పట్టుకొని ''ఓయమ్మా!'' అని గావు కేక పెట్టి పిల్లోని పెండ్లాం కిందపడిపోయింది. తల మింది నుంచి బిటాబొటా నెత్తురు మొగం గుండా కారిపోతా ఉంది.

సుట్టూ జేరి ఏడుక సూస్తున్న జనంలో కలకలం మొదలైంది. ''సంపేసినాడ్రా'' అని పాలోమని అరుపులు. ఇద్దరు ముగ్గురాడోళ్లు పిల్లోని పెండ్లాన్ని పట్టుకున్నారు.

అప్పటికి తలకెక్కిన సారాయి మత్తు ఒక్కసారిగా దిగిపోయిందేమో! మానుమాదిరిగా నిలబడి పొయినాడు పిల్లోడు.

ఈ గందరగోళంలో రంగప్రవేశం సేసింది మాయవ్వ. ''ఏమొచ్చిందిరా నీకు సేటు గాలం'' అని పిల్లోని నెత్తింద ఒక్కపోటు పొడిసి వాడి పెండ్లాం దెగ్గిరికి నడిచింది

పిల్లోని పెండ్లాం నెత్తిమింద తగిలిన గాయం మింద ఇంత మన్ను గలగరించి పోసినారు. అయినా ఆ మంటిని కమ్ముకోని నెత్తురు కారతానే ఉంది.

పిల్లోని తమ్ముడు రాముడు రెండెద్దుల బండి గట్టుకోని తరుముకుంటావొచ్చినాడు. పిల్లోని పెండ్లాన్ని బండిమింద పండుకోబెట్నారు. ఉరుకులు పరుగులతో సిత్తూర్ దర్మాసుపత్రికి తోలుకొనిపోయినారు.

ఆ తర్వాత ఏం జరిగిందో తెలీదు గాని ఒక రోజె ఇస్కూలు నుంచి మా యవ్వాలింటికి రాంగానే అన్నం తినడానికి కాళ్లు సేతులు కడుక్కుందామని పెళ్లోకి బొయినాను. ఆడుండే కిచ్చిలిసెట్టు కింద ఒళ్లో బిడ్డకి పాలిస్తా పిల్లోని పెండ్లాం కూసోనుంది. నాకేమీ అర్దంగాక నిలబడ్డాను.

''ఏసిపెట్నాను రా!'' అని మాయవ్వ అరుపు విని అన్నం తినడానికి పరిగెత్తినాను.

అప్పట్నుంచి అడపాదడపా పిల్లోని పెండ్లాం మా యవ్వాలింటికిచ్చిలి సెట్టు కింద ప్రత్యక్షమవతానే ఉంది.

ఒకనాడు ఇస్కూలు పోతా ఉంటే తల మున్కలుగా తాగి తూలిపోతా, బండబూతులు తిడ్తా పిల్లోడు కన్పించినాడు. అప్పుడు తెలిసింది నాకు. పిల్లోని పెండ్లాం కిచ్చిలిసెట్టుకింద కొలువు దీరడానికి కారణం. మా యవ్వ జేస్తా ఉండే సమాజసేవను మనసులో అయినా మెచ్చుకోకుండా ఉండలేక పోయినాను. అట్లాంటి అవ్వకు మనమరాలిగా పుట్టినందుకు మురిసి పోయినానుకూడా.

**ఒకనాడు ఇస్కూలు పోతా ఉంటే తల మున్కలుగా తాగి తూలిపోతా, బండబూతులు తిడ్తా పిల్లోడు కన్పించినాడు. అప్పుడు తెలిసింది నాకు. పిల్లోని పెండ్లాం కిచ్చిలిసెట్టుకింద కొలువు దీరడానికి కారణం. మా యవ్వ జేస్తా ఉండే సమాజసేవను మనసులో అయినా మెచ్చుకోకుండా ఉండలేక పోయినాను. అట్లాంటి అవ్వకు మనమరాలిగా పుట్టినందుకు మురిసి పోయినానుకూడా.**

నేను పెండ్లయి అత్తగారింటికి బొయినాను. ఒకసారి పుట్నింటికొచ్చినప్పుడు పిల్లోడు మా యింటి ఎద్దుల కొట్టంలో కన్పించినాడు. ఎడమ సేతిలో సంగటి ముద్ద మద్యల్లో గుంతసేసుకొని పప్పు కూర బోసుకోని ఒక్కోకడీ తుంచుకోని అంటీ అంటనట్లుగా పప్పుకూరకు తాకించి గుటుగ్గుటుక్కని మింగతా ఉండాడు. నన్నుసూసి కూడా పలకరించ లేదు.

ఎలిమెంట్రీ స్కూల్లో సదివిన రోజులు, తాగినప్పుడు పిల్లోడు సేసిన ఈరంగం, రోసంతో పెండ్లాం తలను పగలగొట్టిన వైనం కండ్లముందు మెదిలింది.

పిల్లోని పెండ్లాం గురించి మాయమ్మనడిగినాను. ''అదిపొయ్యి అప్పుడే రెండేండ్లయిందే. నీకు నేను సెప్పనే లేదా!'' అనింది మాయమ్మ.

అత్తింటినుండి నేను మాయింటి కొచ్చినప్పుడంతా మా ఊర్లో ఎవురెవురికి పెండ్లయింది, ఎవురికే రోగమొచ్చింది, ఎవురు సచ్చిపొయింది ఎవురు కొట్లాడుకునింది, ఎవురికి బిడ్డలు పుట్నారు ఈ ఇవరాలన్నీ మాయమ్మ నాకు మరిసిపోకుండా సెప్పేది. ఎట్లా మర్సిపోయిందబ్బా అనుకొంటూండగానే పిల్లోని పెద్ద కూతురు సంకలో కొడుకు నెత్తుకోని ''ఊడుండావా నాయినా. సెప్పి రాకూడదా. నీకోసం ఊరూవాడంతా ఎతికీ ఎతికీ యాష్టయి పోయింది.'' అంటూ వచ్చింది.

నేను మా ఊరి స్కూల్లో సదువుకొనేటప్పుడు నాలుగేండ్ల పిల్ల. మాయవ్వోలింటి కిచ్చిలి సెట్టు కింద వాళ్లమ్మ వొళ్లో పండుకొని పాల్దాగిన పిల్ల. అప్పుడే పెండ్లయి బిడ్డ తల్లి కూడా అయింది.

వాళ్లమ్మ సచ్చిపోంగానే తన కొడుక్కే మనమరాల్ని సేసుకునిందంట వాళ్లవ్వ.

''మీ తమ్ముళ్లు బాగుండారా?'' అని అడిగినాను. ''ఏం బాగొపొక్కా . మాయమ్మ సచ్చిన్నాట్నుంచి మా నాయన పిచ్చోడైపోయినాడు. తాగినప్పుడు ఒళ్లు తెలీకుండా కొట్టినా మాయమ్మను పట్టపురాణి మాదిరిగా సూసుకున్నాడు. బూమి పుత్రా లేకపోయినా ఒకనాడు కూడా మాయమ్మను కూలికి పంపినోడు కాదు'' పిల్లోని కూతురు వాళ్లమ్మ నుక సంతోషాల్ని ఏకరువు బెడ్తా ఉంది.

పిల్లోడిప్పుడు సారాయి జోలికే పోవడం లేదని తెలిసి ఆశ్చర్యపోయినాను. పెండ్లాం మింది ప్రేమతో మానేసినాడో, జీవితం మింద ఇరక్తితో మానేసినాడో తాగినప్పుడు తన్నుల్దినడానికి పెండ్లాం లేదని మానేసినాడో మొత్తమింద మనిసి సాదు జంతువు మాదిరిగా కనిపించినాడు.

అట్లాంటి మొగునికి బార్య అయినందుకు పిల్లోని పెండ్లాం ముంతాజ్ బేగం లెవల్లో ఆకాశంలో మురిసిపోతా ముసిముసి నవ్వులు నవ్వుతున్నట్టనిపించింది. ఒక్క క్షణం మాత్రమే.

అది తాగుబోతు మొగునితో పడిన నరక యాతన సెప్తా ఉంటే నరాలు మెలేసినట్లయింది.

అల్లుని సేతిలో తన్నులు తిని తరిమేయబడ్డ కూతిరి బతుకు సూసి పిల్లోడు తాగుడు మానేసుంటాడేమో అనుకున్నాను.

కూతురు బతుకు తన బతుకులాగా తాగుబోతు మొగుని సేతిలో కీలు బొమ్మయి కష్టాల పాలు కాకూడదని కలలుగన్న పిల్లోని పెండ్లాం ఆత్మ– సారాయి అంగళ్లకు నిప్పు పెట్టడానికి సేతుల్లేవని ఏడుస్తున్నట్లనిపించింది. గదిలో పెట్టి కొడ్తే పిల్లయినా ఎదురు తిరగదా?

పొగిలి రగిలే గుండె మంటల్లోంచి నిప్పు రవ్వలు ఎగిసిపడకుండా ఉంటయా? అని నన్ను నేను ఊరడించుకున్నాను.

★